466) సామంతం

ప॥ అందుకు గాదు నే గెల్చు టామీదిపని కింతే । ఇందు నందు నీవే కర్త విందిరారమణ ॥

చ॥ ఇంచుకంత వేల గొండ యెత్తినదేవుడవు । ముంచి నాసంసారభారము మోవలేదా ।
అంచల దేవతలకు నమృతమిచ్చిననీవు । కంచాన నన్నముపెట్టి కాచుట నన్నెంత ॥

చ॥ వడి ద్రౌపది కక్షయవలువలిచ్చిననీవు । బెడగునాకు గట్టనిచ్చి పెంచుటెంత ।
జడిసి యింద్రాదులకు సంపదిచ్చినట్టినీవు । కడు నీకు నైహికభోగము లిచ్చుటెంత ॥

చ॥ పొసగ లోకములెల్ల బూర్ణుడవైననివు । వుసురై నాలోనే నీవుండుటెంత ।
వసుధ శ్రీవేంకటేశ వరములిచ్చేనీకు । దెస నాకోరికెలెల్లా దీర్చుటెంత ॥